79 వేలకు పుత్తడి



న్యూఢిల్లీ, అక్టోబర్ 16: బంగారం ధరలు మరో మైలురాయికి చేరువయ్యాయి. దేశీయంగా పండుగ సీజన్ కావడంతో ఆభరణాల కొనుగోళ్లు ఊపందుకున్నాయి. దీనికితోడు అంతర్జాతీయ మార్కెట్లో అతి విలువైన లోహాల ధరలు కూడా భారీగాపుంజుకోవడంతో దేశీయంగా ధరలు రికార్డు స్థాయికి చేరుకున్నాయి. దేశ రాజధాని న్యూఢిల్లీలో తులం పుత్తడి ధర రూ.79 వేలకు చేరువైంది. బులియన్ మార్కెట్లో పదిగ్రాముల ధర రూ.250 అధికమై రూ.78,900కి చేరుకున్నట్లు ఆల్ ఇండియా సరాఫా అసోసియేషన్ వెల్లడించింది. అంతకుముందు రోజు ధర రూ. 78,650గా ఉన్నది. పారిశ్రామిక వర్గాలు, నాణేల తయారీదారుల నుంచి డిమాండ్ అధికంగా ఉండటంతో వెండి మరో వెయ్యి రూపాయలు ఎగబాకింది. కిలో వెండి రూ.1,000 ఎగిసి రూ.92,500 నుంచి రూ.93,500కి చేరుకున్నది. హైదరాబాద్‌లో 24 క్యారెట్ తులం గోల్డ్ ధర రూ.490 అధికమై రూ.77,890కి చేరుకోగా, 22 క్యారెట్ ధర రూ.450 ఎగబాకి రూ.71,400 పలికింది. కిలో వెండి మాత్రం రూ.100 దిగి రూ.1,02,900గా నమోదైంది. ఈక్విటీ మార్కెట్లు భారీగా నష్టపోవడంతో ఇన్వెస్టర్లు తమ పెట్టుబడులను సురక్షితమైన బంగారం వైపు మళ్లించడం వీటి ధరలు పెరగడానికి ప్రధాన కారణమని ఆభరణాల వర్తకులు వెల్లడించారు. గ్లోబల్ మార్కెట్లో ఔన్స్ గోల్డ్ ధర 2,675 డాలర్లు పలుకగా, వెండి 32.05 డాలర్లుగా ఉన్నది.

మీరంటే ఎప్పటికీ గౌరవమే

1996లో పీవీకి రాసిన లేఖలో రతన్ టాటా

న్యూఢిల్లీ, అక్టోబర్ 16: ఇటీవల కన్నుమూసిన వ్యాపార-పారిశ్రామిక దిగ్గజం, టాటా గ్రూప్ మాజీ చీఫ్ రతన్ టాటా.. భారత మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావును కొనియాడుతూ గతంలో రాసిన ఓ లేఖ ఇప్పుడు వెలుగుచూసింది. దేశంలో తెచ్చిన కీలక ఆర్థిక సంస్కరణల వెనుకున్న మీ కృషి అభినందనీయమని ఆ లేఖలో టాటా ప్రశంసించారు. 'నవ భారత నిర్మాణం కోసం మీరు ఎంతో ధైర్యంగా, సాహసోపేతంగా తీసుకున్న నిర్ణయాలకు ప్రతీ భారతీయుడూ మీకు రుణపడి ఉండాల్సిందే'నని అందులో పేర్కొన్నారు. మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహారావును 'భారత ఆర్థిక సంస్కరణల పితామహుడు'గా కీర్తిస్తారన్న విషయం తెలిసిందే. 1991లో ఆర్థిక సంక్షోభంతో దివాలా దిశగా అడుగులు వేస్తున్న భారత్‌ను ఆర్థిక మంత్రి మన్మోహన్ సింగ్ ద్వారా గొప్ప సంస్కరణలను ప్రవేశపెట్టి పీవీ ఆదుకున్న సంగతీ విదితమే. అయితే 1996 మే 16న ప్రధానిగా పీవీ దిగిపోయారు. ఈ క్రమంలోనే ఆ ఏడాది ఆగస్టు 27న రతన్ టాటా పీవీని ఉద్దేశించి వ్యక్తిగతంగా ఓ లేఖ రాశారు. ఆర్‌పీజీ గ్రూప్ చైర్‌పర్సన్ హర్షా గోయెంకా సోషల్ మీడియా ద్వారా ఈ లేఖను తాజాగా పోస్ట్ చేశారు. 'ఓ మంచి మనసున్న వ్యక్తి రాసిన గొప్ప లేఖ' అని దీన్ని పేర్కొన్నారు. ఇప్పుడిది వైరల్‌గా మారింది. ఇక ఆ లేఖలో 'మీ గురించి కొన్ని అమానవీయ, అవమానకర విమర్శలు వినిపిస్తున్నాయి. వాటిని చదివిన నేను మీకు ఈ లేఖ రాయాల్సి వస్తున్నది. మీపట్ల ఎవరు ఏ రకంగా మాట్లాడినా మీపై నాకున్న గౌరవం ఎప్పటికీ పోదు. కష్ట సమయాల్లో దేశాభివృద్ధికి అవసరమైన ఆర్థిక సంస్కరణల్ని తీసుకురావడంలో మీరు విజయం సాధించారు. ఇది ఎప్పటికీ గుర్తుండిపోతుంది' అంటూ పీవీపట్ల తనకున్న గౌరవాన్ని టాటా వ్యక్తం చేశారు. నాడు దేశంలో ఎల్‌పీజీ సంస్కరణలు, లిబరలైజేషన్, ప్రైవేటైజేషన్, గ్లోబలైజేషన్‌ను తీసుకొచ్చి ప్రపంచ స్థాయిలో భారత్‌ను పీవీ నిలబెట్టారు.

25 వేల పాయింట్ల దిగువకు నిఫ్టీ

318 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్ • ఐటీ, వాహన షేర్లలో భారీగా అమ్మకాలు

ముంబై, అక్టోబర్ 16: స్టాక్ మార్కెట్ల నష్టాల పరంపర కొనసాగుతున్నది. అంతర్జాతీయ మార్కెట్లు బలహీనంగా ట్రేడవుతుండటం, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు పెట్టుబడులను ఉపసంహరించుకుంటూ పోతుండటంతో ఐటీ, వాహన రంగ షేర్లు కుదేలయ్యాయి. ఫలితంగా ప్రారంభంలో లాభపడిన సూచీలు మధ్యాహ్నం తర్వాత నష్టాల్లోకి జారుకున్నాయి. గ్లోబల్ మార్కెట్ల నుంచి వచ్చిన ప్రతికూల సంకేతాలు నష్టాలను మరింత పెంచాయి. ఇంట్రాడేలో 500 పాయింట్ల వరకు నష్టపోయిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 318 పాయింట్లు నష్టంతో 81,501.36 వద్ద ముగిసింది. మరో సూచీ నిఫ్టీ 25 వేల మార్క్‌ను కోల్పోయింది. మార్కెట్ ముగిసే సమయానికి 86.05 పాయింట్ల నష్టంతో 24,971.30 వద్ద ముగిసింది. కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలకు తోడు ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో ఆదాయ వృద్ధిలో అంచనాలను తగ్గించడం మదుపరుల్లో సెంటిమెంట్‌ను ప్రభావితం చేసిందని జియోజిట్ ఫైనాన్షియల్ సర్వీసెస్ హెడ్ వినోద్ నాయర్ తెలిపారు. నిఫ్టీ వరుసగా రెండోరోజు నష్టాల్లోకి జారుకున్నదని...అమెరికా సూచీలు కదంతొక్కినప్పటికీ ఆసియా, యూరప్ సూచీలు నష్టపోవడం దేశీయ మార్కెట్లపై ప్రతికూల ప్రభావం చూపాయన్నారు.

- మహీంద్రా అండ్ మహీంద్రా 3% వరకు నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది.
- దీంతోపాటు ఇన్ఫోసిస్, అదానీ పోర్ట్స్, టాటా మోటర్స్, టైటాన్, కొటక్ బ్యాంక్, ఐటీసీ, టెక్ మహీంద్రా, ఎల్‌అండ్‌టీ, మారుతి, టీసీఎస్, ఎన్‌టీపీసీ, హెచ్‌సీఎల్ టెక్‌లు నష్టపోయాయి.
- కానీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, భారతీ ఎయిర్‌టెల్, ఎస్బీఐ, రిలయన్స్, సన్‌ఫార్మా షేర్లు లాభాల్లో ముగిశాయి.
- ఐటీ రంగ సూచీ అత్యధికంగా 1.17 శాతం కోల్పోగా..వాహన, కన్స్యూమర్, టెక్, సర్వీసెస్ సూచీలు నష్టాలను మూటగట్టుకున్నాయి. కానీ, టెలికం, రియల్టీ, ఎనర్జీ, ఆయిల్ అండ్ గ్యాస్, కమోడిటీస్ షేర్లు లాభాల్లో ముగిశాయి.

క్యూ2లో బజాజ్ ఆటో ప్రాఫిట్ డౌన్

న్యూఢిల్లీ, అక్టోబర్ 16: ప్రముఖ ద్విచక్ర వాహన సంస్థ బజాజ్ ఆటో నిరాశాజనక ఆర్థిక ఫలితాలు ప్రకటించింది. సెప్టెంబర్‌తో ముగిసిన మూడు నెలల కాలానికిగాను సంస్థ కన్సాలిడేటెడ్ నికర లాభం ఏడాది ప్రాతిపదికన 31 శాతం తగ్గి రూ.1,385 కోట్లకు పరిమితమైంది. క్రితం ఏడాది ఇది రూ.2,020 కోట్లుగా ఉన్నది. సమీక్షకాలంలో కంపెనీ ఆదాయం రూ.13,247 కోట్లకు ఎగబాకినట్లు వెల్లడించింది.

హైదరాబాద్‌లో టెలిటాస్క్ ఎక్స్‌పీరియన్స్ సెంటర్

హైదరాబాద్, అక్టోబర్ 16: బెల్జీయంకు చెందిన హోమ్ ఆటోమేషన్ సంస్థ టెలిటాస్క్..హైదరాబాద్‌లో తన ఉత్పత్తులను ప్రదర్శించడానికి ఎక్స్‌పీరియన్స్ సెంటర్‌ను ప్రారంభించింది. రెసిడెన్షియల్, కమర్షియల్ ప్రాపర్టీతోపాటు ఆఫీస్ భవనాలు, హై-రేజ్ అపార్ట్‌మెంట్లకు అవసరమైన లైటింగ్, మోటోరైజ్డ్ కర్టెన్లు, పవర్ సాకెట్స్, ఆడియో, సెక్యూరిటీ, యాక్సెస్ కంట్రోల్‌కు చెందిన అన్ని రకాల ఉత్పత్తులను అందుబాటులోకి తెచ్చినట్లు కంపెనీ సీఈవో కళ్యాణరామన్ తెలిపారు. వచ్చే ఏడాదిలోగా తన వ్యాపారాన్ని 25 నగరాలకు విస్తరించనున్నట్లు ప్రకటించారు.

చైనాయే బడా దోస్త్

భారత్‌తో విదేశీ వాణిజ్యంలో టాప్

ఈ ఏప్రిల్-సెప్టెంబర్‌లో 56.29 బిలియన్ డాలర్ల దిగుమతులు

న్యూఢిల్లీ, అక్టోబర్ 16: భారత్‌కు అత్యధికంగా విదేశాల నుంచి దిగుమతి అవుతున్న వస్తూత్పత్తుల్లో చైనాయే ఎక్కువగా ఉంటున్నాయి. ఈ ఆర్థిక సంవత్సరం (2024-25) ప్రథమార్ధం (ఏప్రిల్-సెప్టెంబర్)లో చైనా నుంచి భారత్‌కు జరిగిన దిగుమతుల విలువ ఏకంగా 56.29 బిలియన్ డాలర్లు. గత ఆర్థిక సంవత్సరం (2023-24) ఇదే వ్యవధితో పోల్చితే 11.5 శాతం అధికం. నాడు 50.48 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఈ మేరకు బుధవారం విడుదలైన కేంద్ర వాణిజ్య మంత్రిత్వ శాఖ గణాంకాలు తేటతెల్లం చేస్తున్నాయి. చైనా తర్వాతి స్థానంలో రష్యా ఉన్నది. కాగా, 2013-14 నుంచి 2017-18 వరకు భారత్‌కు వాణిజ్య భాగస్వామిగా చైనానే అగ్రస్థానంలో ఉన్నది. 2020-21లోనూ ఇంతే. అంతకుముందు యూఏఈ టాప్‌లో ఉండేది. అయితే 2021-22 నుంచి 2023-24 వరకు అమెరికా ఉన్నది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మాత్రం మళ్లీ డ్రాగన్ దూసుకుపోతున్నది.

స్వల్పంగా పెరిగిన ఎగుమతులు

గత నెల సెప్టెంబర్‌లో భారతీయ ఎగుమతులు స్వల్పంగా పెరిగాయి. నిరుడుతో పోల్చితే 0.5 శాతం పెరిగి 34.58 బిలియన్ డాలర్లుగా నమోదయ్యాయి. ఇక దిగుమతులు 1.6 శాతం ఎగిసి 55.36 బిలియన్ డాలర్లకు చేరాయి. దీంతో వాణిజ్య లోటు 20.78 బిలియన్ డాలర్లుగా ఉన్నది. గత ఏడాది సెప్టెంబర్‌లో 54.49 బిలియన్ డాలర్ల దిగుమతులు జరిగాయి. ఏప్రిల్-జూన్‌లో వాణిజ్య లోటు 137.44 బిలియన్ డాలర్లు.

ఏప్రిల్-సెప్టెంబర్‌లో భారత్‌కు దిగుమతులు (బిలియన్ డాలర్లలో)

దేశం	ఈ ఏడాది	గత ఏడాది
చైనా	56.29	50.48
రష్యా	32.18	30.43
యూఏఈ	31.46	20.70

ఏప్రిల్-సెప్టెంబర్‌లో భారత్ ఎగుమతులు (బిలియన్ డాలర్లలో)

దేశం	ఈ ఏడాది	గత ఏడాది
అమెరికా	40.38	38.11
యూఏఈ	17.24	15.47
చైనా	7.63	6.91

- *ఈ ఏడాది ఏప్రిల్-సెప్టెంబర్‌లో భారత్ నుంచి ఎగుమతులు అత్యధికంగా జరిగిన టాప్-10 దేశాల్లో అమెరికా, యూఏఈ, నెదర్లాండ్స్, బ్రిటన్, చైనా, సింగపూర్, సౌదీ అరేబియా, బంగ్లాదేశ్, జర్మనీ, దక్షిణాఫ్రికా ఉన్నాయి.*
- *ఈ ఏప్రిల్-సెప్టెంబర్‌లో భారత్‌కు దిగుమతులు అత్యధికంగా చేసిన టాప్-10 దేశాల్లో చైనా, రష్యా, యూఏఈ, అమెరికా, ఇరాక్, సౌదీ అరేబియా, ఇండోనేషియా, దక్షిణ కొరియా, స్విట్జర్లాండ్, సింగపూర్ ఉన్నాయి.*
- *బంగారం దిగుమతులు ఈ సెప్టెంబర్‌లో 4.39 బిలియన్ డాలర్లకు పెరిగాయి. నిరుడు ఇదే నెల 4.11 బిలియన్ డాలర్లు. ఏప్రిల్-సెప్టెంబర్ మొత్తంగా 6.9 శాతం ఎగబాకి 27 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి.*
- *గత నెల చమురు దిగుమతులు 10.44 శాతం పడిపోయి 12.53 బిలియన్ డాలర్లుగా ఉన్నాయి. ఏప్రిల్-సెప్టెంబర్‌లో 88.91 బిలియన్ డాలర్లు.*
- *సెప్టెంబర్‌లో దేశంలోకి వెండి దిగుమతులు 325.66 మిలియన్ డాలర్లు. కానీ ఏప్రిల్-సెప్టెంబర్‌లో చూసినట్లైతే 2.29 బిలియన్ డాలర్లకు పెరిగాయి.*

రాష్ట్రంలో సెమీకండక్టర్ ప్లాంట్ నెలకొల్పండి

కేంద్రాన్ని కోరిన మంత్రి శ్రీధర్ బాబు

హైదరాబాద్, అక్టోబర్ 16(నమస్తే తెలంగాణ): ఇండియన్ సెమీకండక్టర్ మిషన్(ఐఎస్ఎం) కింద తెలంగాణలో సెమీకండక్టర్ అడ్వాన్స్‌డ్ ప్యాకేజింగ్ మరియు మాన్యుఫ్యాక్చరింగ్ ప్లాంట్(ఏపీఎంపీ)ని ఏర్పాటు చేయాలని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. ప్రపంచ ప్రఖ్యాత ఐటీ సంస్థలు కొలువుదీరడంతోపాటు తగిన మౌలిక సదుపాయాలు, సెమీకండక్టర్ పరిశ్రమకు అవసరమైన పర్యావరణ వ్యవస్థ తెలంగాణలో ఉన్నాయని ఆయన చెప్పారు. ఢిల్లీలో బుధవారం జరిగిన వరల్డ్ టెలీకమ్యూనికేషన్ స్టాండర్డైజేషన్ అసెంబ్లీ(డబ్ల్యూటీఎస్ఏ) 2024 సదస్సులో భాగంగా నిర్వహించిన రౌండ్ టేబుల్ సమావేశంలో మంత్రి మాట్లాడుతూ.. సెమీకండక్టర్ల పరిశ్రమతో పాటు ఏఐ టెక్నాలజీ అభివృద్ధికి తెలంగాణలో అపార అవకాశాలున్నాయని చెప్పారు. వంద కోట్ల స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు, కోటి ఎలక్ట్రిక్ వాహనాలు, రెండు వందల కోట్ల ఇంటర్నెట్ ఆధారిత వస్తువుల వినియోగం దిశగా భారత్ ముందుకు సాగుతున్న ప్రస్తుత తరుణంలో సెమీకండక్టర్లకు భారీ గిరాకీ ఏర్పడుతున్నదని, ఈ మార్పుకు నాయకత్వం వహించేందుకు తెలంగాణ సిద్ధంగా ఉందన్నారు.

కూటమి కడితేనే అధికారం

మహారాష్ట్రలో 30 ఏండ్లుగా కూటములదే రాజ్యం..ఒంటరిగా అధికారం దక్కించుకోలేని స్థితిలో పార్టీలు

ముంబై, అక్టోబర్ 16: మహారాష్ట్ర రాజకీయాల్లో గత మూడు దశాబ్దాలుగా పొత్తులు కీలకపాత్ర పోషిస్తున్నాయి. 1995 నుంచి రాష్ట్రంలో ఏ పార్టీ కూడా ఒంటరిగా అధికారంలోకి రాలేదు. ఒంటరిగా పోటీ చేసినా మ్యాజిక్ ఫిగర్ అందుకోక కూటమి కట్టి అధికారం చేపడుతూ వస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి వేరుపడ్డ శరద్ పవార్ స్థాపించిన నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్సీపీ), బాల్ ఠాక్రే నేతృత్వంలో ఏర్పడ్డ శివసేన పార్టీల ప్రభావం మొదలైన నాటి నుంచి మహారాష్ట్ర రాజకీయాల్లో కూటముల పాలన మొదలయ్యింది.

1995 నుంచి మొదలు

1995 ఎన్నికల్లో కాంగ్రెస్‌ను ఓడించిన శివసేన - బీజేపీ కూటమి అధికారంలోకి వచ్చింది. 1999లో కాంగ్రెస్, ఎన్సీపీ కలిసి ఎన్నికల అనంతరం పొత్తుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి 15 ఏండ్ల పాటు పాలించాయి. 2014లో నాలుగు కీలక పార్టీలు వేరుగా పోటీ చేసి, ఏ పార్టీ మ్యాజిక్ ఫిగర్‌ను అందుకోలేకపోయాయి. దీంతో బీజేపీ, శివసేన కలిసి అధికారం చేపట్టాయి. 2019లో బీజేపీ, శివసేన కలిసి పోటీ చేసి గెలిచినా, ముఖ్యమంత్రి పదవిపై పీటముడితో పొత్తు విచ్ఛిన్నమైంది. ఎన్సీపీ, కాంగ్రెస్‌తో కలిసి శివసేన అధికారం చేపట్టింది. 2022లో శివసేనలో చీలిక తీసుకొచ్చి, బీజేపీ మద్దతుతో ఏక్‌నాథ్ షిండే సీఎం అయ్యారు. ఈ ఎన్నికల్లోనూ బీజేపీ, శివసేన(షిండే), ఎన్సీపీ(అజిత్) కలిసి మహాయుతిగా, కాంగ్రెస్, శివసేన(ఉద్ధవ్), ఎన్సీపీ(శరద్ పవార్) కలిసి మహా వికాస్ అఘాడీగా పోటీ చేస్తున్నాయి. దీంతో రానున్న ఐదేండ్లూ మహారాష్ట్రలో ఏదో ఓ కూటమి పాలన ఉండటం ఖాయమే.

జరాంగే మద్దతు కోసం క్యూ

మహారాష్ట్ర అసెంబ్లీకి ఎన్నికల నగారా మోగడంతో పార్టీలు అప్రమత్తమయ్యాయి. ఈ క్రమంలో రాష్ట్రంలోని మరఠ్వాడా రీజియన్‌పై దృష్టి సారించిన పార్టీల నేతలు మరాఠా రిజర్వేషన్ ఉద్యమ నేత మనోజ్ జరాంగే పాటిల్‌ను మచ్చిక చేసుకునే ప్రయత్నాలు ప్రారంభించారు. మరాఠాల్లో సానుభూతి ఉన్న జరాంగే లాంటి నేత మద్దతు పొందితే సులభంగా విజయం సాధించవచ్చునని నేతలు భావిస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పటికే పలువురు ఎమ్మెల్యేలు, పార్టీ టికెట్లు ఆశిస్తున్నవారు అతడిని కలిసేందుకు క్యూ కడుతున్నారు. అయితే తన రాజకీయ వైఖరిపై జరాంగే ఇంకా నిర్ణయం తీసుకోలేదు. ఆయన వచ్చే నెలలో జరిగే మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో స్వయంగా అభ్యర్థులను నిలబెట్టడమో, లేదా రిజర్వేషన్లను వ్యతిరేకించే పార్టీల విజయావకాశాలను దెబ్బతీయడమో చేస్తారు. తాను ఈ ఎన్నికల్లో అభ్యర్థులను నిలబెట్టేది లేనిదీ ఈ నెల 20న ప్రకటిస్తానని ఆయన చెప్పారు. ఒకవేళ తాము అభ్యర్థులను నిలబెడితే వారు అన్ని సామాజిక వర్గాలకు చెందిన వారుంటారని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా రిజర్వేషన్లు ఇస్తామని మోసం చేసిన సీఎం షిండే, డిప్యూటీ సీఎం ఫడ్నవీస్‌పై విరుచుకుపడ్డారు.

చైనా 'వన్ బెల్ట్ వన్ రోడ్'ను వ్యతిరేకించిన భారత్

ఇస్లామాబాద్, అక్టోబర్ 16: చైనా చేపట్టిన వివాదాస్పద 'వన్ బెల్ట్ వన్ రోడ్' ప్రాజెక్ట్‌పై భారత్ మరోసారి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం చేసింది. వాణిజ్య మార్గాలుగా పైకి చెబుతున్నా, ప్రాజెక్ట్ చేపడుతున్న ప్రాంతాలపై వ్యూహాత్మకంగా నియంత్రణ సాధించటం చైనా ఉద్దేశమని భారత్ అభిప్రాయపడింది. ఇస్లామాబాద్‌లో జరుగుతున్న 'షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్' (ఎస్‌సీవో) సదస్సు ముగింపు సందర్భంగా బుధవారం ఉమ్మడి ప్రకటన విడుదలైంది. వన్ బెల్ట్ వన్ రోడ్‌కు భారత్ మినహా మిగతా సభ్య దేశాలన్నీ అంగీకరించినట్టు ఉమ్మడి ప్రకటన పేర్కొన్నది.

లెబనాన్‌పై ఇజ్రాయెల్ వైమానిక దాడులు

సిటీ మేయర్ సహా 25మంది మృతి

బీరుట్: ఇజ్రాయెల్ వైమానిక దాడులు లెబనాన్ అంతటా విస్తరించాయి. బుధవారం పలు పట్టణాలపై జరిగిన బాంబు దాడుల్లో కనీసం 25 మంది చనిపోయారని లెబనాన్ అధికారులు మీడియాకు తెలిపారు. కానా, నబతేయీ పట్టణాల్లో పలు భవనాలు, అపార్ట్‌మెంట్స్‌పై ఇజ్రాయెల్ సైన్యం బాంబుల వర్షం కురిపించింది. ఒక్క కానా పట్టణంలోనే 15 మంది చనిపోయారు. నబతేయీలో ఆరుగురు చనిపోగా, మృతుల్లో సిటీ మేయర్ ఉన్నాడని లెబనాన్ అధికారులు తెలిపారు.

3 రోజుల్లో 19 విమానాలకు బెదిరింపులు

- **అప్రమత్తమైన కేంద్రం..**
- **అనుమానితుల గుర్తింపు**
- **అదుపులో 17 ఏండ్ల బాలుడు**

న్యూఢిల్లీ, అక్టోబర్ 16: దేశంలో విమానాలకు వరుసగా వస్తున్న బెదిరింపులు కలకలం రేపుతున్నాయి. గత మూడు రోజుల్లో 19 విమానాలకు బెదిరింపులు వచ్చాయి. బెదిరింపుల కారణంగా బుధవారం రియాద్ వెళ్లే ఇండిగో విమానాన్ని మస్కట్‌కు దారి మళ్లించారు. 177 మంది ప్రయాణికులతో బెంగళూరు వెళ్లాల్సిన ఆకాశ ఎయిర్‌లైన్స్ విమానం ఢిల్లీ నుంచి బయలుదేరిన కొద్ది సేపటికే బాంబు బెదిరింపు రావడంతో తిరిగి ఢిల్లీకి రప్పించారు. అలాగే ఇండిగోకు చెందిన ముంబై-ఢిల్లీ ఫ్లైట్‌కు కూడా ఇలాంటి బెదిరింపే రావడంతో అహ్మదాబాద్‌కు మళ్లించి ల్యాండ్ చేశారు. ఇదే విధంగా మంగళవారం ఏడు విమానాలకు, సోమవారం మూడు విమానాలకు బాంబు బెదిరింపులు రావడంతో ప్రయాణికులు, సిబ్బంది తీవ్ర ఆందోళన చెందారు. బాంబు బెదిరింపులకు సంబంధించి 17 ఏండ్ల బాలుడితో పాటు కొందరిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు.

ఎయిర్‌మార్షల్స్ రెట్టింపు!

విమాన బెదిరింపుల ఘటనలు పెరిగిన నేపథ్యంలో కేంద్రం అప్రమత్తమైంది. ఈ విషయంపై పార్లమెంటరీ స్టాండింగ్ కమిటీ సమావేశమై చర్చించింది. అంతకుముందు పౌరవిమానయాన శాఖ మంత్రి రామ్మోహన్ నాయుడు డీజీసీఏ, ఇతర అధికారులతో సమావేశమయ్యారు. ఇప్పటివరకు 30 వరకు ఇలాంటి బాంబు బెదిరింపులు రాగా, 11 విమానాలపై వాటి ప్రభావం పడినట్టు అధికారులు తెలిపారు. విమానాలలో ఎయిర్ మార్షల్స్ సంఖ్యను రెట్టింపు చేయాలని నిర్ణయించినట్టు తెలిసింది. కొన్ని అంతర్జాతీయ, సున్నితమైన దేశీయ రూట్లలో ఎన్ఎస్‌జీ కమాండోలను ఎయిర్‌మార్షల్స్‌గా ఉంచనున్నారు. విమానాశ్రయాలలో భద్రతను పెంచనున్నారు.

17 ఏండ్ల బాలుడి అరెస్ట్

కాగా, విమానాల్లో బాంబులు ఉన్నాయంటూ బెదిరింపులకు పాల్పడ్డ 17 ఏళ్ల మైనర్‌ను ముంబై పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వ్యాపారస్తుడైన అతని తండ్రికి సమన్లు జారీ చేసి ప్రశ్నిస్తున్నారు. తన స్నేహితుడితో డబ్బు విషయంపై జరిగిన వివాదంతో అతనిపై కక్ష తీర్చుకోవడానికి ఛత్తీస్‌గఢ్ రాజ్‌నంగ్‌గావ్‌కు చెందిన ఈ బాలుడు అతని పేరుపై నకిలీ ఎక్స్ ఖాతా సృష్టించి ఈ బెదిరింపులకు పాల్పడ్డాడు. సోమవారం ఈ బాలుడు చేసిన బెదిరింపుల వల్ల నాలుగు విమానాలకు అంతరాయం ఏర్పడింది.

బైక్‌లు నడిపేలా.. హెజ్బొల్లా సొరంగాలు

బీరుట్: హమాస్ సొరంగాలను మించిన సొరంగాలను లెబనాన్‌లో హెజ్బొల్లా ఏర్పాటుచేసుకుంది. బైకులపై ప్రయాణించేలా చిన్న పాటి దారి, జనరేటర్లు, వాటర్ ట్యాంకులు, కొన్ని రోజులకు సరిపడా ఆహార సామాగ్రితో చిన్నస్థాయి కాలనీలనే భూగర్భంలో హెజ్బొల్లా నిర్మించుకుంది. తాజాగా వాటికి సంబంధించిన వీడియో దృశ్యాల్ని ఇజ్రాయెల్ విడుదల చేసింది. హెజ్బొల్లా ఏర్పాటుచేసుకున్న ఆ సొరంగాలను తమ సేనలు గర్తించినట్టు ఇజ్రాయెల్ తెలిపింది. ద్విచక్ర వాహనాలను నడిపేందుకు వీలుగా ఆ సొరంగాల్లో మార్గాన్ని హెజ్బొల్లా ఏర్పాటుచేసుకుందని పేర్కొన్నది.


BLOCK BUSTER నేడే చూడండి
SHIRISH PRESENTS
DIL RAJU PRODUCTIONS
జనక అయితే గనక
HARSHITH REDDY, HANSHITHA SANDEEP REDDY BANDLA
SAI SRIRAM VIJAY BULGANIN ARAVIVALLI RAJAN KUMAR KODATI BHASKAR KALYAN BHARAT GANDHI
GT RAYUDU ABEL KRISHNA KANTH VAMSI KAKA
#JAG
శాంతి
70 ఎంఎం ఎ/సి - నారాయణగూడ
11.00,2.15,6.00,9.15
మెగా ఎ/సి-బిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
ముత్తికార్పన్ - కూకట్‌పల్లి 11.15,2.15,6.15,9.15
వెంకటరమణ ఎ/సి - కాచిగూడ 1.45,9.30
శ్రీలక్ష్మీఇంద్రనాగేంద్ర-కర్నన్‌ఘాట్ 2.30,9.30PM
తాళ్ళూరి-ఇసిబిల్ క్రాస్ రోడ్స్ 2.30,9.30PM
సెన్సేషన్ ఎ/సి - ఖైరతాబాద్ 1.15,6.30
స్వప్న ఎ/సి - కాటేదాన్ 11.15,6.00PM
లక్ష్మీకళ-చూసాపేట్ 11.15,2.30,6.15,9.30
విజయలక్ష్మీ-ఎల్‌బినగర్ 1.25,5.20PM
టీవోలీ-సికింద్రాబాద్ 1.50,10.40PM
శివగంగ-బిల్‌సుఖ్‌నగర్ 11.00,6.00PM
షా కాంప్లెక్స్-చింతల్ 2.30,9.30PM
ప్రసాద్ - ఎన్.టి.ఆర్.గార్డెన్స్ 2.50,5.00,8.30,11.00
PVR ఆర్.కె - బంజారాహిల్స్ 1.30,10.55PM
PVR సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00,7.50,11.00PM
PVR ఐమ్‌ఆర్బిమాల్ - మాదాపూర్ 12.50,7.35,10.35PM
PVR వెస్ట్‌వ్ మాల్ - కూకట్‌పల్లి 10.15,1.30,4.45,8.00,11.00
PVR గలేరియా - పంజాగుట్ట 10.10,1.30,4.35,7.50
PVR పీవీఆర్ - ఎర్రమంజిల్ 4.50,7.50,10.50PM
PVR పీవీఆర్ - మూసారంబాగ్ 12.50,7.35,10.35PM
PVR ప్రెస్టన్ ప్రైమ్ - గచ్చిబౌలి 1.45,8.00PM
PVR ఐకాన్ - హైటెక్ సిటీ 10.20,1.20,7.50PM
PVR ATRIUM మాల్ -గచ్చిబౌలి 1.20,5.15,7.50PM
Cinépolis లులు మాల్ - కూకట్‌పల్లి 11.00,2.00,8.10PM
Cinépolis CCPL - మల్కాజ్‌గిరి 1.10,4.35,11.00PM
Cinépolis డి.ఎల్.ఎఫ్ - ఉప్పల్ 1.15,4.15,7.55PM
మంత్రామాల్ - అత్తాపూర్ 1.15,4.10,8.00PM
Cinépolis సుధ - శాలిబండ 10.30,4.40PM
INOX ఐనాక్స్ - బంజారాహిల్స్ 1.20,8.00,10.50PM
INOX జి.ఎస్.ఎమ్ - మదీనాగూడ 11.00,2.00,7.50,10.50
INOX ఎం.పి.మాల్ - కాచిగూడ 1.20,4.20,7.50PM
INOX సత్యవెస్టిన్ మాల్ - కవాడిగూడ 10.10,1.10,7.20,10.20
INOX అశోక - వై.జంక్షన్ 7.40PM
మీరజ్ సినిమాస్ - బిల్‌సుఖ్‌నగర్ 2.10,8.10PM
మీరజ్ సినిమాస్ - బిడిఎల్ 2.10,8.10PM
మీరజ్ సినిమాస్ - చందానగర్ 2.10,11.00PM
రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 1.40,7.50PM
లక్ష్మీపరసింహ - మియాపూర్ 1.40,7.50PM
AMB ఎఎంబి - మౌలాలి 1.30,8.00PM
MOVIETIME ప్లాటినమ్ - అమీర్‌పేట్ 10.30,4.30,10.45PM
MOVIETIME ప్రైమ్‌మాల్ - సనత్‌నగర్ 4.30,10.55PM
MOVIETIME ప్లాటినమ్ - గచ్చిబౌలి 11.00,4.30,10.30PM
ASIAN ఎంక్యూబ్ - అత్తాపూర్ 1.40,10.30PM
AMB ఎఎంబి - గచ్చిబౌలి 9.55,1.15,4.25,7.25,10.20
ఎఎఎ - అమీర్‌పేట్ 10.20,1.10,4.25,10.20
ASIAN సినీ స్క్వేర్ - ఉప్పల్ 10.40,4.35,10.30PM
ఎం.జె.ఆర్ - నారపల్లి 10.25,1.20,7.45PM
GPR జిపిఆర్ - కూకట్‌పల్లి 10.30,4.45,7.45PM
ASIAN ఏషియన్‌రాధిక - కాప్రా 10.50,7.30PM
సినీప్లానెట్ - కొంపల్లి 1.30,10.40PM
సినీమార్ - ఆర్.సి.పురం 10.50,1.45,10.35
అపర్ణ సినిమాస్ - నల్లగండ్ల 10.45,